ఆస్తులు - రు2,50,00,000 లకు మించినవి.

ఇండియా, పాకిస్థాన్, సిలోన్, బర్మా, బి ఇ ఆఫ్రికా అంతటను ప్రాతినిధ్యములకలదు

పండు, మీ జీవితం ఆబరీవరకు ఫలితం చెప్పును



పేరుర్జాతకం, స్వార్జితం. యితర ప్రాపర్టీ సంప్రాప్తయోగం. కాయిలా గండములు, ఎన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం, పుండుమిత్రు శత్రుకారణములు. భూములు, గృహయోగ లక్షణములు. విద్య ఉద్యోగవివరం. బిజినెస్ లేక యితరవృత్తులు. ధనజాతకమా, ఋణజాతకమా ధక్తిసార్థకయోగ. దేశాంతరప్రాప్తి. స్థానం మార్పు వివరములతో తీరుపూనం అంత్యం పైమువరకు భూత భవిష్యత్ వర్తమానంతో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒక పండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీపేరు నుమారు వయస్సువేసి. కార్డుప్రాసే పైంపాస్తూ మీ సరియగు అడ్రసుతో పంపితే 8 రోజులలో మీ జాతకము వ్రాసిపంపుతాము. యిందుకు ఫీజు వి. పి. తో సహా రు. 8-12-0 లు మేము పంపిన భోగట్టా సరిలేనియెడల పైకము వాపసు ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహమువల్ల దశమవ్యయంకలిగి పట్టేపనులు ఘట్టుపడకారం జరగక, విద్య విఘ్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, జాయింట్ అవకాశం, లావాదేవీ ఋణకారణం, వర్కాలర్ వ్యవహారచిక్కులు, ఆటంకములు వృత్తులు చెడిపోవడం, బంధువులలో యితరులలో చేసేపనులలో శత్రువులు, స్త్రీ సంబంధ కుచిరహాంక వ్యతిరేకములు అనవసర ఖర్చులు త్రివ్వటి, తనకున్ను యింట్లోవారికి శరీరదోషములు సుఖం, పోషణ తగ్గి, విచారములు, యితర్లతో అనవసర ఆలోచనలు, గృహవృద్ధి తగ్గి అన్ని క్షీణింపుట కలిగివుండును యిలాంటి బర్మదోషములు గలవారికి యీ మళయాళసంబంధం అమరియాక్ వల్ల 41 రోజులు సాధనతో తయారుచేయబడిన బీజ అక్షరములుగల నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం పైదోషములకుగాను శి సంవత్సరములు గ్యారంటీగా శాంతివచ్చి మంత్రకారణం చేయబడి ప్రయోగం సాగక పైదోషములకు పనిచేయును యిందుకు వార్డ్ తాయిత్తు వి. పి. తో సహా రు 7-10-0లు. ఆడవారికి గ్రహశాంతిక్షేత్రాలు ధోషములకు పడ్డు ఘోగపిల్లవారికి. ఆడపిల్లలకు మోహినిదోషములకు. చంటిపిల్లలకు. బాలగ్రహాలకు గ్యారంటీ తావీజులు వున్నవి కోరేవారికి వివరములు తెల్పుతాము

20 సంగానుంచి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన—యం ఇబ్రహీంఖాన్, అస్ట్రాలజర్,

పొత్తూరువారివీధి - గుంటూరు (యం అండ్ యస్ యర్ రైల్వే)

కథాసౌరభం

క్రమపరిణామం

మామలకాపురంలో సత్యాన్ని యెరిగిన వాళ్లందరూ అతన్ని మంచివాడనే అనేవారు. నేను గూడా అతను ఒకరి పోసుకుపోసుటముగాని, అక్రమంగా బతికి పరిత్తి ఒకనూటనటంగాని, కనలేదు-విన లేదు. అయితే-ఒకండుకు అతన్ని చూస్తే-నాకు ఆసహ్యమేసేది. అత నెప్పుడూ కలివిరిగా వుండేవాడుకాదు. అతని కళ్లప్పుడూ అతనేకో ఆలోచిస్తున్నట్టు, యేదో చింతతో చితికిపోతున్నట్టుగా వుండేవి. అప్పులతనే వచ్చటం అనేది యెరుగక జేమానని గూడా నేనతనమీద విశ్వాసం అతను గూనివాడులాగా తలవంచుకొని పోతూవుంటే — నాకు నవ్వు కూడా వస్తుండేది

తన యింటిగట్టు ఒయటికి రాకుండా వుండాలని తానెంత ప్రయత్నము చేసినా—కాపరముండటం మా యింటి ప్రక్కనే గనక—మాకు తెలియకుండా చెయ్యటం అతనికి చేతనవుతుందా? అతను పనిచేసేదికూడా మా నాన్నగారు పనిచేసే "సిండియాషిప్ బిల్డింగు యార్డు"లోనే గనక—అతని జీతనాతాల్ని గూర్చి కూడా మాకు పూర్తిగా తెలుసు. సత్యం చేసేది గుమాస్తాపనే గనక, అన్నీ కలుపుకొని యెనభై రూపాయలు మాత్రమే వుండేవి.

కాలిపిల్ల, చేతిపిల్లవానితో కలుపుకొని నలుగురు పిల్లలు తనూ, తనభార్య పిల్లందరితోపాటు సత్యం తల్లిని కలుపుకోకపోతే-సత్యం కుటుంబం సంఖ్య పూర్తికోసేరను తాను తెచ్చే యనుబై రూపాయలతోనే-"యేదో యెవరికి చేయి చాపకుండా గుట్టుగా పోతున్నాడ్రా" అనిపించుకోవాలని సత్యం ప్రయాస కానీ-కృతకృత్యుడు కాలేక పోయాడు లేకపోతేమీది వియ్యం మూడు రోజులకు సరిపెట్టబోయే సరికి బ్రహ్మప్రళయమయేది వారములో ఇంకా మిగిలిన రోజులకు, మావూళ్ళో బ్రహ్మదేవునికైన బ్లాకుమార్కెట్టు ఆధారము తప్ప-మరొక గత్యంతరమేలేదు. సేరు రూపాయికి అతి కష్టంమీద సంపాదించగలిగేవాళ్లం సత్యం జీతములో తాత్కాలిక మూడువంతులు వియ్యమే తినేసేవి మిగతా అవసరాల నుంచి బయటపడబోయే సరికి సత్యానికి తలప్రాణం తోకకొచ్చేది మా సముల్తూర్తి కావడం మరొక పండిరోజు లుందన్న దగ్గర్నుంచే—శనగలుతిని చేయి కడుక్కోనలసి వచ్చేది ప్రాణంపట్టిడేలేక మా నాన్నగారి దగ్గిర అన్నమాటేమిటి—యివ్వగలిగే వాళ్ళందరి దగ్గిర అప్పులు చెయ్యడం ప్రారంభించాడు మొదట్లో కొన్ని మాసాలవరకు జీతంరావటముతోనే—యెవరి బాకీలు వాళ్ళకు యిచ్చేశేవాడు మళ్ళీ—పది హేనో రోజులల్లా అప్పుకు తయారయ్యేవాడు ఇంతో అంతో వుద్యోగమనేది ఒకటి చేస్తున్నాడు. కనుకా—యేదో మంచివాడు, నమ్మకమైనవాడు అనే పరపతి వుంది. కనుక—అతను అడిగిన చోటెల్లా ఖాళీకాకుండా వచ్చింది ఎంత ఖాళీ కాకపోయినా—అందిన దగ్గర్లల్లా అప్పులుచెయ్యడం నాకతనిమీద మరీ కోపాన్ని కలుగజేసేది 'ఏరోజ అతనలా మాటు వేసుకొని పనిలోకి పోకపోతే—ఒక నిక్కరు చొక్కావుతోనో, పంచె—చొక్కావుతోనో వళ్ళకాదూ "ఏడు రూపాయల నోటుతో వళ్ళకపోతే—నోట్టిలితో వస్తే యెవరన్నా కొట్టాస్తారా?, ఎందుకు నాన్నా' యీడాటుపరి?" అన్నాను ఒకరోజునమా నాన్నతో "తప్పు అమ్మాజీ! అలా అనకూడదు తనతో పాటువున్న 'క్లర్కు' అందరూ తెలతెల్లగా వున్నప్పుడు, యితనొక్కడు బేరుగా వుంటే — పోనీ ఏమన చేస్తారు అమ్మాజీ! ప్రపంచాన్ని, పరిస్థితులను బట్టి ప్రవర్తించక పోతే — పోటి చెయ్యరు" అన్నారు. నిజమే అనుపుంటుంది. సత్యం ఒక్కడే తెల్ల తెల్లగా కనబడుతడు కానీ-అతని భార్యకు సరి అయిన రోకన్నాలేదు. నిజమే చెప్పాల్సి వస్తే—నాకున్ను బట్టల్లో అమెకు పదో వంతు బట్టలన్నా వుండవు ఎప్పుడూ చిరిగినవో—రూపినవో కట్టుకొని కనబడుతూవుండేది. జీతం గాక, యిన్ని అప్పులు సప్పులు చేసుకు తింటున్నా—ఆమెకు బలమైన తిండే దొరుకుతున్నట్టు, నాకు ఆధారము కనబడలేదు ఆమె అరిపిగా—అస్థిపంజరములా కనబడేది తలకు పూసిన తైల సుగంధద్రవ్యములేక, పెంట్రుకలు విరబోసివుండేవి. నాకు మెదట్లో యీ బాధలు తెలియక "చింపిరికల వయ్యం" అని ఆమెను పిలచేదాన్ని

అప్పు అయిదు వందలదాకా పెరిగినా సత్యం ఒకసైకిలన్నా కొనుక్కోలేక పోయాడు మా మలకాపురంలోని "సిండియా కంపెనీ"కి వున్న రెండు మైళ్ళ దూరాన్ని కాళ్ళవడకనే దాటగలిగేవాడు. ఒకరోజున మా నాన్నగారు మాట మీద మాటవచ్చి "అమ్మాజీ! సత్యానికి వాళ్ళనాన్న చిన్నప్పుడే పెళ్ళిచెయ్యబట్ట సరిపోయింది కానీ — వీడు తలెత్తి చేసుకోవలసివస్తే — పుట్టెడప్పుల్లో మునగాల్సిందే, 'తేలానాం' అయ్యేవాడు" అన్నాను

రోజుల్ని వెంటబెట్టుకొని, వారాల్ని చేరదీసుకుంటూ, మాసాల్ని మడతపెట్టి సంవత్సరాలుగా సాగిపోయింది కాలచక్రం. ఈ కాలచక్ర పరిభ్రమణములో యెక్కడజరిగే పరివర్తన అక్కడ జరగక మానదు సత్యానికి అప్పుతో పాటు, అయినా కొప్పుకు భార్యకూడా అందొచ్చింది సత్యం యెంత కూటికి గిజగిజలాడుతున్నా, ఇంగ్లీషు చదువుకున్నవాడే కాబట్టి — మావూళ్ళో కుంత్రసానులు ఆయనకు నచ్చలేదు అంటే తనవిశాఖపట్నం వెళ్ళేను. మేరీ అనుపత్రిలో ఆమెను జాయినుచేశాడు మా నాన్నగారన్నట్టు కర్మ ఒకలాగుంటే—శభ మరొకలాగేదుకు జరుగుతుంది! పుట్టిశఖిడ్డ 'యీ నరకకూపంలో నే నుండలేనన్నట్టు మూడో నాడే మాయమైపోయాడు. బరువు తప్పినా సత్యం భార్యకి బాధ తప్పలేదు; నూతి కాయజబ్బు జానిమీద కాళ్లు చేతులు కదపలేకపోవటం సంభవించాయి పిటల్ని టిని అధిగమించి ఆమె బయటపడ బోయే సరికి, సత్యం సగము తగ్గినా—అప్పు మాత్రము అంతకు మరింత పెరిగింది "కొమ్మ పోయినా—గ్రామ దక్కిందు" న్నారు మావూళ్ళో కొందరు పెద్దలు

సత్యం ఎంత మంచివాడని అనుకున్నా—అప్పులు యిచ్చినవాళ్లు అడగకుండా వుండలేకపోయారు నిత్యగూ యెరుకో ఒకరువచ్చి రగ్గడచేసి పోతూనే వుండేవారు గుట్టు యింకా బయటికి పోకుండా ఛాయాలనే సత్యం 'అమ్మా' 'బాబూ'! అని బ్రతిమిలాడి పంపుతూ వుండేవాడు ఎంత బ్రతిమిలాడినా— మా నాన్న ఒక్కరుతప్ప, అందరూ అతన్ని అల్లరిపెట్టినవారే. మా నాన్నగారు మాత్రం యెందుకో లెలియదు సత్యంమీద చాలా దయకలిగి వుండేవారు సత్యం శ్రేయస్సును గూర్చి చాలాసార్లు ఆలోచిస్తూ వుండేవారు కూడా

రాత్రి యెనిమిది గంటలు అవుతుంది మానాన్న భోజనం చేసి బయట కూర్చున్నారు సత్యం చాలా చింతతో వచ్చి మానాన్న యెదుట నిల్చున్నాడు మా నాన్న చూట్టంతోనే "ఏం-సత్యం! నిల్చున్నావేం-కూర్చో, భోజనమైందాకా" అన్నారు యెంతో ఆదరంగా "పర్వాలేదు అయింది" అంటూ ప్రక్క కుర్చీలో కూర్చున్నాడు సత్యం ఒక్కింతసేపుతగి- "ఏమండీ! మీతో ఒక్క విషయం మాట్లాడాలని వచ్చాను" అన్నాడు సత్యం "అదేమిటో చెప్పు సత్యం ఫరవాలేదు" అన్నాడు మా నాన్న. "ఏమీ లేదండీ! నీత్యగూ అప్పులవాళ్ళతో బాధ అధికమై పోతుంది. ఈ బాధనుంచి బయట పడేందుకు మీరే మన్నా సలహా యిస్తారేమోనని వచ్చాను" అన్నాడు సత్యం. మా నాన్న చిన్నవవ్వు నవ్వుతూ—"ఏం సలహా యిస్తాం. యేమన్నా యివ్వగలిగివుంటే—ఇంతకు ముందు యిచ్చినదానికి తోడు మరి కొంత ఉబ్బే యివ్వాలి" అన్నారు, మా నాన్న నవ్వుతూనే అన్నా - అనూటకు సత్యం కొంత బాధపడినట్టే కనపించాడు. కొంచెము తమాయించుకొని "ఇంతకాలము నన్నొక బిడ్డని లా పంరక్షించారు ఈ ఒక్కసారి నే ననుకున్నదానికి చేయూత

శ్రీ పీసా లక్ష్మణరావు

నిస్తే - నా జీవిత పర్యంతము నన్ను వొడ్డెక్కించిన వాళ్ళౌతారు" అన్నాడు సత్యం దీనంగా. మా నాన్న కొంచెము మెత్తబడ్డారు. "అసలువిషయ మేమిటో బయటపెట్టు ఎంతవరకు సాధ్యమౌతుందో ఆలోచిద్దాం" మన్నారు మానాన్న. సత్యం తర్వాత మా నాన్న వంపుకు తిప్పేకు కూర్చొని "ఏమీలేదు. నే నొక్కడ్డి లేదడర - నాలో ఏడుప్రాణాలు బ్రతకడం అంటే - ఆ జన్మాంతం ఈ అప్పులు నుంచి బయటపడట మనేది దుస్తరమని నే ననుకుంటున్నాను అంచేత నే నొక చిన్నప్లాను ఆలోచించాను" అంటూ సత్యం కొంచెం ఆగేడు చెప్పటానికి సంకోచించే అనకుంటాను. "సరే ప్లాను వేసిన తరువాతకూడా ఆలోచనెందుకు సత్యంగారూ! అది త్రిర్వ ప్రజాళికో, పంచార్ష ప్రణాళికో, బహుబట్టెడాది" అన్నాను నేను. సత్యం నవ్వుతూ మా నాన్నగారివంకే చూస్తూ. "ఏమీలేదండి. నే నెలాగూ అప్పుల్యాగం చేస్తూనే వుంటాను ఇంటిదగ్గర మా ఆడవాళ్ళతో చిన్న చిల్లర దుకాణము పెట్టి నే—ఆమె యిల్లు కదలకుండానే—ఇంటిబాధ కొంత తొలుగుతుందని నే ననుకుంటున్నాను"— అన్నాడు "మంచిదే కానీ - వ్యాపారము చెయ్యటానికి కొంచెము అనవత్త తెలివితేటలు కావాలి మరి - మీ ఆవిడ దగ్గర ఆ సమర్థత వుందా?" అన్నారు నవ్వుతూ "దానిదేముంది లెండి ఒకటి రెండు రోజులు కొత్తకావచ్చు. కానీ - రంగములోవుంటే అదేరాటు దేరుతుంది ఆ పైన నే నుండనే వుంటాను"అన్నాడు సత్యం "అయితే - ఎంత కావాలంటావ్?" అన్నాడు మానాన్న "ముందు ఒక్క రెండువందలు యిప్పించండి. ఆ తరువాత మీ ఆసరావుండనే వుంటుంది" అన్నాడు సత్యం. "ఆ తరువాతమాట జేవు దెరుగుగాని - ఈ రెండువందలకు ఉదయం నోట్టువ్రాసి తీసుకరా" అన్నారు మా నాన్న

అప్పులవాళ్లెన్ని అన్నా - సత్యం తెలివైన వాడిలాగే కనబడ్డాడు చిల్లర దుకాణానికి కావలసిన సరుకు, సరంజామా అంతా చక్కగా సమకూర్చేడు

ఉదయం పనికెళ్ళేవరకు కొట్టుమీదనే వుండేవాడు. సాయంత్రం పనినుంచి వచ్చింది లగాయతు-మళ్ళీ గూనే రవకొట్టు కనిపెట్టుకొనే వుండేవాడ

మిదట్లో అప్పులు యివ్వరాదన్నాగు కొందరు కాస్తో - మూస్తో అప్పున్నవి పెట్టకపోతే-వ్యవహారము నడవదని సలహా యిచ్చారు మరికొందరు ఏమైనా-రెండో సలహానే అమలు జరిపాడు సత్యం. మొదటిసెల్లో కొంచెం అటూ - యిటుగా వున్నా - రెండో సెలనుంచి బేరాలు బాగానే అంగుపన్నాయి గూడా సెలనుంచి సత్యం అన్నిఖర్చులు పోగుకుంటూ - సెలకు యిరవైరూపాయలు - చీటీ కలిసేడ. అయితే - అయినా సెలలో అప్పులు పెట్టటం జాస్తి కావటంచేత, అసలు ఎక్కడి కక్కడ తేరుకుపోయింది. చీటీ రావటంలోనే యిచ్చేస్తానని బులిపించి మరో నాలుగొందలు అప్పు తెచ్చి, పెట్టుబడిగా కలిపేడు. దీనితో దుకాణానికి మళ్ళీ కళాకాంతులు యెత్తుగుపన్నాయి చెల్లించేవాళ్ళు చెల్లిస్తుంటే - పట్టుకెళ్ళే వాళ్ళు పట్టు కిస్తున్నారు. దుకాణం చుట్టూ — ప్రొద్దు చూచి నా మనుషులు మోగ వుండేవారు. "సత్యానికి ఫరవాలేదు. పనిపిరాయిలుచించిం' అన్న మాటలు నేను యా గుర్తుకు తెచ్చి దిన్నాను

అయితే-ఇక్కడ మీ కొక సంగతి చెప్పకుండా దొడిలిపెట్టినట్లైతే అసలు సత్యం జకళ్ళయే దశకు పిరాయిలతో మీ కర్థం కాదేమో అనుకుంటాను. అసలు సిండియా కంపెనీకి బయటి నిర్మాణం పనులు (స్వాభిమ్, మెస్లు వగైరా, వగైరా పనులు), చెయ్యటానికి మా విశాఖపట్నంలోనే "హిందుస్థానీ కన్స్ట్రక్షన్ కంపెనీ"వాళ్ళు కొంతకాలాని తీసేశారు. సిండియాకాదనక పనులన్నీ మాకే కంట్రాక్టుకు యిచ్చేశారు. కొందరు జనరల్ కంట్రాక్టర్లకు యిచ్చేశారు. ఈ పనులు చూసుకో ప్రతివారికి మా వూళ్ళో జనానికి కనబడినట్లుగా ప్రత్యక్ష రూపకు కలిగింది. కనకనే కొట్టేవాళ్లు కొందరైతే - బట్లు తోలేవారు కొందరు - రోడ్లు వేసేవారు కొందరైతే-ఇళ్లు కట్టేవారు కొందరు. ఇసుక మోసేవారు కొందరైతే - మన్ను సర్దేవారు మరికొందరూ. ఇలా పిల్ళందట్టూ యిరవై కాళ్ళిళ్లు కట్టి కొట్టలు - ఇంకా ఇలా - అలా—దీనా దొడ్డో పటుంబాలవారు అమరజీవనాలు కొనకపోయినా — అటు పైకాగ్రాని బ్రతికేవారు. చేతి చేతిలోంచ దొలకు కొచేలుకోలేకపోయినా—నూటనుగుడ్డలన్నా కొనక్కొగలిగేవారు. ఆదివారం వస్తే—ఆ యల్పసంతోషుల ఆనందానికి అంతు ప్రారంభంలేదు. ఈచ్చిమగా కొందరు కొలుగు దేకర్లతోటే పనికి సత్యానికి వ్యాపారు పూర్తిగా ఒప్పంది దీనికోసం కొందరు కనకుగల యిల్లు కావటం వలన చిన్నపిల్లవచ్చి జంటిక దొంతుకపోతే, పెద్దవాడు వచ్చి పకోడీ పట్టుకపోయేవాడు. పెరుగు పానుతున్న రోజుల్లో యీ పిల్లలు దేనిమంత కనబడకుండేవి కావు. అప్పులవాళ్లు కూడా "మొక్కకి పోతాడులే" అన్న ధీమా తోనో ప్రతి పైసా తీసుకొట్టిపోయిన పొట్లను, ఖాళీఅయిన పీసాలను, పోల్చించిన అరగెల్లను చూచినప్పుడు సత్యానికి నుండె నుళేలు మనేవి కోపాలు! మాటాన్న దగ్గరకువచ్చి ఒకరోజున చెప్పకుండా కంటనీరు కార్చుతుడు మాటాన్న యీ ఒక్క మాటే అన్నారు. "పతిద్రవ్యాటవాడు దరిద్రుడు కాళ్లు కాలుడు దొరకడం లేదు. విచారించి ప్రయోజనమేమిటో కర్తవ్య మాలోచించుకో" అని

అప్పులవాళ్ళంతా - మా నాన్నగారి లాగానే వుండేవారని యెవరూ అనలేరు. మా నాన్నగారు సత్యాన్ని బ్రతుకు తెరవటానికి ఆలోచించుకోమని సూచించి తీసేసిన పనివాళ్లువచ్చి "నువ్వు ఉస్తాదుగా బ్రతుకుతావో మా తెందుకుపోకే మాడుచేదో మాకు పోలేదీ మరీ మాట్లాడ" మన్నారు. మరీ కడుపుమండినవాళ్లు తిట్లూ తిట్టేవారు. ఆసలువాళ్ళకి సత్యం బాకీలు తీరుస్తాడని కోటానికి ధారణ కనబడలేదు. ఉన్న అప్పు తగ్గక పోగా చేసిన పనితనము లోపరిగి పోరు కుదిరి

ఈ దశలో సత్యం మనవ సత్వము లో కలిగిన మార్పు లన మనంగమనించక తప్పదు అతి నేమిటి? అతని పటుంబ పైభరిలో నే మార్పు వచ్చింది. ఆ పిల్లలు ఆకలికో బాలి! 'ఇది కావాలి' అని కాళ్ళకు చుట్టుకొన్నప్పుడు "ఇవాళ తిండుగుగానివుండకి డ్రా" అని పుమీద బాజాలువాయించేవి

మేర వుండేదికాదు. ఏ సందుకుపోయినా ఆనంద కోలాహలములతో నవ్వులు పువ్వులతో పిల్లివిరిచేది

ఆఊరి పనివాళ్ళకందరికీ సత్యము అప్పులపెట్టి వున్నాడు. ఇస్తురేవారు. పట్టుకెళ్తుంటేవారు. "ఫరవాలేదు. దగా జరగదు లేదు" అనుకున్నారందరు ఇంకోసెల గడిస్తే—సత్యం వ్యాపారము రెండో వత్సరములో ప్రవేశిస్తుంది. కాకు కొంగు జ్ఞాపకముంది. ఆరోజు పదిహేనో తారీఖు సాయంత్రం చాలామంది పేపర్లు పట్టుకొని (మా వూరుకు పేపర్లు ప్రతి నిత్యం సాయంత్రానికే చేరుతాయి) గుసగుస లాడుకుంటున్నారు. అసలు సంగతేమిటని గమనిస్తే—సిండియా కంపెనీ వారు ముందు జరుపవలసిన నిర్మాణ కార్యక్రమమును నిలిపివేయుటకు నిర్ణయించారు గనుక — ఇక హిందుస్థాని కన్స్ట్రక్షను కంపెనీకి పనులురావు - అంచేత ప్రస్తుతం జరుగుతున్న పనులు కొరదలలు పూర్తిచేసి, హిందుస్థాని కంపెనీ విశాఖపట్నం శాఖ యెత్తివేయబడుతుంది" అని కంపెనీవారు ప్రకటించారు

మా చుట్టుప్రక్కల వూళ్ళకంటే — యీ ఘటన మా వూరికి పెద్దబ్బ కొరణమేమిటంటే మా వూరు ఘనులన్నీ విశాఖపట్నం పోర్టుబాగు స్వాధీనం చేసుకొన్న తరువాత, మా వూళ్ళో యెవరికీ నేడ్యమనేదే లేదు అప్పట్నుంచీ అందరూ ఇతర కాయకష్టంమీద ఆధారపడి జీవించుకొస్తున్నారు. అలాంటి సామాన్య ప్రజానీకానికంతటికీ యీ ప్రకటన గోరుచుట్టుపై రోకలిపోటే అయింది. అనేకమంది దీనికో పరిష్కారం గ్రామం కొందరి పెట్టాగు. అందులో త్యాగికి బాకీవున్న పాగువాలాలుమందివున్నారు కొందరు "బ్రతికుంటే - నీబాకీ యెగ్గొట్టాం" అనిచెప్పి వెళ్లిపోయారు మరికొందరు చెప్పకుండానే వెళ్లిపోయారు. సత్యం యే ప్రాంతపు వెళ్లి బాకీలు వసూలు చేసుకోగలుగుతాడు కొందరు యేలూరులో వుంటే మరికొందరు పెట్లూరులో వున్నారు. కొందరు కాకినాడలో వుంటే మరికొందరు విజయవాడలో వున్నారు. దాదాపు నాలుగువందల రూపాయల బాకీలు వాళ్ళందరి మీదా వున్నాయి.

యీ పరిస్థితుల్లో సత్యానికి రెండు దెబ్బలు తగిలాయి ఒకటి బాకీలున్న వాళ్లు యివ్వకుండా పోవడం. రెండు వున్నవారు కుల్లి కొనక్కొటానికి చేస్తేవాళ్లు లేకపోవటం రోజుకు పాతికరుపాయలు అమ్మే దుకాణం, అయిదు రూపాయిల అప్పుకాకి దిగిపోయింది అయితే చీటీకట్టిన మనిషేదు కానీ కట్టినంత మళ్ళీ అప్పుచేయ

సత్యం భార్య. ఒకనాడు సత్యం తల్లిని పట్టుకొని నా నా మాటలు అనేసింది. మరొకరోజున పెద్ద కుప్రజాణ్ణి పట్టుకొకొడితే - వాడికి చిన్నప్పుడు పోసిన దోతిడూరుపదయే కారింది అరగరటవరకు తాడికి స్పృహలేదు లేదు. నిజానికి యావిడ యింత దురుసుగా నోరు జ్ఞాపకము తెలిసిన తరువాత యెవ్వరూ ప్రవర్తించలేదు.

సత్యం అసలు ఇక్కడినుంచి బయటికి రావడమే మానుకున్నాడు. అయినవరకు మాత్రములో వాకతని కర్యలు తెలియకుండా పోతూయినకో లోకంకి. అతనింతకుముందు తెప్పయినా తల్లిని, పెళ్లాన్ని అనని తూర్యాపలు ఈ సారి అతనినోటం బడి రావడము మా టికి-నోనంచి నా కళ్ళారా చూశాను. అతి బలహీనురాలైన ఆ భార్య పనిపోతుందేమో నన్న భయం కూడా లేకుండా - ఒకనాడామెను కొట్టి గుమ్మంలో పడేశాడు చిన్నపిల్లల్ని వేలసేసి కాలరాశాడు అప్పులవాళ్ళ కతను యిచ్చిన సమాధానంవింటే - అతనెంత కరుకుబారిన కర్కశ డైనాడో మీకు తెలుస్తుంది. "మీరు అనేతికితే మీకు బాకీయే లేదంగాన. మర్యాదగా మాట్లాడితే - తెప్పుడో నా జగ్గరవున్నప్పుడు యిస్తాను. కాదు - యిప్పుడే యివ్వమంటే - నా దగ్గర చిల్లిపడిన దమ్మిడీగూడా లేదు. మీ చేతనైన పని చేసుకోవచ్చు"

ఇంటా - బయటా యిరకాటము హెచ్చినప్పుడు మానవుడు అనుకునేదే మా నాకు తెలియదు. కానీ-సత్యాన్ని చాలా చెడ్డమాన్నారు తిట్టి మార్వార బట్టేగు బయటకు ఖాతరు లేనట్టు నటించినా - సత్యం లోలోపల మళ్ళీ కృంగిపోవటం నాకు తెలుసు.

సత్యం రుణ కష్టనష్టాలతో సతమతమౌతున్న రోజుల్లోనే - గూనిగి నక్కమీద తాటికాయ పడ్డట్టు మరొక సంఘటన జరిగింది సిండియా కంపెనీ చాలా నష్టపోతో నడపలేక పోయినట్టు కొట్టేస్తోందట్లోనే కంపెనీ గూడా బరుకుందని తెలియగచ్చింది. దానితో కంపెనీ పనివాళ్ళందరిలోను కలవరము కలిగింది. హోటళ్ళలో పెట్టారు. రాయభారాలు నడిపారు. ప్రధానమంత్రికి పైతము టెలిగ్రాంలు పంపేరు. టెలిగ్రాములు యిచ్చారు. వీటన్నిటికి సప్పుడులేకపోతే - పాలాకుంది బయటికి పెద్దలు గూడా కలుగజేసుకోవలసి వచ్చింది ఎట్టకేలకు మంత్రిమండలి కొంతమంది పనివాళ్ళు అంగీకరించిన్నట్లే - కంపెనీ నిడుపుతామని కంపెనీవా, ప్రభుత్వమువారు చేక

(రెండవ పేజీ చూడుడు)

భూస్వరూపంలో మార్పులు



మౌంట్ ఎట్నా అగ్నిపర్వత ముఖాలు పైకి కనిపించేది ప్రదానముబం కంగా కనిపించేది ఉపముఖం. ఈ అగ్నిపర్వతానికి ఇంకా అనేక ఉపముఖా లున్నాయి వాటినుంచి పెలువడే లావా తెల్లని పొగనబట్టి అగ్నిపర్వతం పేలడానికి సిద్ధంగా లేదని ఊహించవచ్చు.

11. అగ్ని పర్వతాలు

అగ్నిపర్వతం పేలుడువల్ల క్రకాటోవా దీవిలో సంభవించినప్పుడు, భూమికీ సముద్రానికీ మధ్య జరిగేసమరంలో పసు ఫ్రాన్సికి విజయం లభించింది. కాని అగ్ని పర్వతాలు కొత్తనేలను నిర్మించవనూ, ఉన్న నేలను ఎత్తుగా పెంచవనూ కూడ కల్దు. బొగోస్లావుస్కీని ఈ విధంగా ఏర్పడినదే

అలాస్కాకు ఉత్తర ఆసియాపసదు మ ఉంటే సముద్రంలో యురూస్కా అనేదీవి ఒకటిఉన్నది. ఈ దీవిలో వుండే ప్రజలు 150 ఏళ్ళక్రితం, తమదీవికి 40 మైళ్ళు ఫర్లాంగుగా సముద్రంమీద పొగమం చు మూశారు. ఎండ బాగాకాసినప్పుడైనా ఈ పొగమంచు విచ్చలేదు చిట్టచివరకు ఒకడు ఆపొగమంచు వ్యవహార మేమిటో తేల్చుకుందామని బయలుదేరాడు వాడు తిరిగివచ్చి, కంగారుగా, ఆపొగమంచున్న ప్రాంతంలో సముద్రం ఉడుకుతున్నదనీ, ఉడికే నీటిమీదనుంచి వచ్చేఆవిరే ఆపొగ మంచనీ తెలిపాడు

కొద్దివారాలు గడిచింది యునలాస్కా దీనిపైమంటే ఎరికి పొగమంచు ప్రాంతం నుంచి పేలుళ్లు వినిపించాయి దీనిపై భూ కంపాలు వచ్చాయి ఆకాశంనుంచి బొగ్గు, వర్షి వర్షించనారింది. ఇదంతా అగ్నిపర్వ తం పేలుడు బొగ్గుని వర్షించడం నిలిచి పోయిన తర్వాతి యునలాస్కా లోని వారికి కొత్తదీవి కనిపించింది. దీనిఆకారం కుప్పలాగా వుంది ఈకుప్పయొక్క కోణం లో నుంచి శిలాద్రవమూ, బొగ్గులూఇంకా పైకి జిమ్ముతూనే ఉన్నాయి అగ్ని పర్వతం పేలుడు ఫలితంగా ఈ కొత్తదీవి ఏర్పడింది దీనికి బొగోస్లోదీవి అని పేరు పెట్టారు

అగ్నిపర్వతాల పేలుడు యేవిధంగా జరుగుతుంది? భూమిపైభాగం మాత్రమే ఘనీభవించిందనీ, భూగర్భమంతా అతి వేడి అయిన శిలాద్రవంతో నిండి ఉన్న దని పూర్వం భావించేవారు. శిలాద్రవం భూగర్భంలో కొన్నిచోట్ల మాత్రమే గూడుకట్ట వున్నదని ఎప్పుడు శాస్త్ర వేత్తలు నమ్ముతున్నారు ఈ శిలాద్రవం భూమిలో ఆటలోతుగా ఉండదు. దీనికి ఎగువనుండే రాతిపలక పగులు వారటం గాని, ఏ విధంగానైనా బలహీనం, కావ డంగాని జరిగినప్పుడు అడుగున ఉండే శిలాద్రవం పైకిత్రన్ని అగ్ని పర్వతం పేలుడు జరుగుతుంది

శిలాద్రవంపైకి తన్నటానికి కారణం ఇప్పుడున్న పూర్వం అగ్నిపర్వతాల ఉత్పత్తిలో చాలా హెచ్చుగా ఉండేది ఒక్క అగ్ని పర్వతముఖాల ఘంటే కాక మైళ్ళ కొద్దీ విడివిగల పేల పగుళ్లనుంచి శిలాద్రవంపైకి వచ్చి అనేక మైళ్ళ మేర "వరద" ఏర్పడి సముద్రంలో కొత్తభూమి ఏర్పడడం జరిగింది

12. భూకంపాలు

అగ్నిపర్వతాలు తీవ్రంగా పేలి నప్పుడు సామాన్యంగా భూకంపాలు కలుగుతాయి. ఎందుకంటే అగ్ని పర్వ తాల పరిధరాలలో ఉండే శిలలు కదలి తాయి. అదీకాక భూమిలోనుండి అంతు లేని ఆవిరీ, శిలాద్రవంపైకి తోసుకు వచ్చినప్పుడు చుట్టు పక్కల ఉండే శిల లలో కదలిక కలిగి తీగుతుంది. అదివరకు శిలాద్రవం ఆక్రమించినస్థానంలోకి కొన్ని కొత్త శిలలు రావటం తప్పనిసరిగా జరుగు తుంది

కమించిన అగ్ని పర్వతం పరిసరాల లో భూకంపాలు కలిగినట్లయితే విధిగా అగ్ని పర్వతం పేలనున్నదన్న మాటే. సకురాజిమా అనే జపాను దీవిలో 1914 లో అగ్నిపర్వతం పేలింది ఈ పేలు డుకు ముందు 30 గంటల కాలంలో 417 భూకంపాలు కలిగాయి!

కాని భూకంపాలు అగ్ని పర్వతాల వల్ల నే కలగ నవసరంలేదు అనేక భూకం పాలు అగ్నిపర్వతాల ప్రమేయం లేకుం డానే కలుగుతాయి. భూగర్భంలోని శిలలు చటుక్కున కిందికి దిగజారడం జరి గితే భూకంపం కిలుగుతుంది భూగర్భం లోని శిలలు నిలకడగా ఉండక పైకో, కిందకో కదులుతూ ఉంటాయి కాని ఈ కదలిక సాధారణంగా చాలా నెల్లిగా జరుగుతుంది ఒక్కొక్కసారి ఇది వేగం గా జరిగి భూకంపాలు కలుగుతాయి

భూమి అడుగున ఉండే రాతి పలక లోని పగుళ్ళవద్దనే ఈ కదలిక ఆకస్మి కంగానూ, వేగంగానూ జరుగుతుంది ఇటు వంటి పగుళ్లను మనం చూడలేం. ఇవి మట్టి పొర అడుగున లోతుగా ఉంటాయి.

ఈ పగుళ్ల వెంబడి విశాలమైన శిలలు చాలాదూరం జారినపుడు భూమిమీద కూడా వాటి ఫలితం కనిపిస్తుంది భూమి మీదగల ఇళ్లు మొదలైనవి పక్కలకు గాని, పైకిగాని కిందికిగాని జరగటం తట స్థించుతుంది

భూకంపాలు తీవ్రమైన నష్టం కలిగి స్తాయి. 1934 జనవరి 15 న బీహారులో కలిగిన భూకంపం అతి భయంకరమైనది. దానివూలంగా 10 వేలమంది మరణించ డమేకాక అనేకకోట్లరూపాయల ఆస్తి నష్టమయింది దీనిమూలంగా 19 లక్షల చదరపుమైళ్ల మేరదెబ్బ తిన్నది తిరిగి 1935 మే 31 న క్వెట్టాలో కలిగిన భూకం పంలో క్వెట్టానగరం దాదాపు రూపు మాసిపోయింది 25 వేలమంది చనిపోయి, అనేక కోట్లరూపాయల ఆస్తి నాశన మయింది లక్షచదరపుమైళ్ల మేరదెబ్బ తిన్నది భూకంపాలవల్ల జరిగే నష్టంకన్న, ఒక్కొక్కసారి దాని ఫలితంగా కలిగే అగ్నిప్రమాదాలవల్లా, వరదలవల్లా ఎక్కువ నష్టం జరుగుతుంది

బీహారు భూకంపం భూగర్భంలోని కొన్ని భాగాలు కిందకు దిగజారటంవల్ల కలిగినదే

భూకంపాలను లిఖించే యంత్రాలను "సిస్మోగ్రాఫు" లంటారు ఈ యంత్రాల ద్వారా శాస్త్రజ్ఞులు భూకంపం ఎంత దూరాన కలిగినదీ, ఎంత తీవ్రమైనదీ అంచనా కడతారు

ఎక్కడపడితే అక్కడ భూకంపాలు కలగవు. ప్రపంచపటంమీద భూకంపాలు

ఐస్ లాండ్‌లోని హెక్లా అగ్నిపర్వతం పేలుడు, నల్లని పొగనుబట్టి ప్రమాద మైన పేలుడని గ్రహించవచ్చు. ఈ పొగలో శిలాద్రవపుముక్కలు, బొగ్గూ ఉంటుంది ఈ పేలుడు చప్పుడూ, నల్లనిపొగా 75 మైళ్ళదూరాన ఉన్నవారికి వినవచ్చింది స్పష్టంగా కనవచ్చింది

లోకే వస్తుంది ఇటువంటి పర్వతాలకు మొదట ఒకే శృంగం ఉన్నప్పటికీ రానురాను నీటివల్లా, గాలివల్లా ముడతలు అరిగి అనేక శృంగాలు, లేక శిఖరాలు, ఏర్పడతాయి.

భూగర్భంలో నున్న శిలలు, రెండు పగుళ్ళ మధ్యని పైకితోయబడినప్పుడు కూడా కొండలేర్పడతాయి

భూగర్భంలోని రాళ్ల మధ్యగా శిలా ద్రవంపైకి ఉబికి ఘనీభవించినప్పుడు కూడా కొండ లేర్పడతాయి ఇటువంటి కొండలు గర్భంలో చాలాకాలంపాటు శిలాద్రవం ద్రవరూపంలోనే ఉండి, కాల క్రమాన గట్టిపడుతుంది

అగ్నిపర్వతాలు మాత్రమే వేగంగా నిర్మాణమవుతాయి మిగిలినవి నిర్మాణం కావడానికి శతాబ్దాలూ, సహస్రాబ్దాలూ పడుతుంది.

అన్ని పర్వతాలూ ఒక్కసారి నిర్మా ణమైనవి కావు. వాటి నిర్మాణం ఒకప్పు డు చురుకుగానూ, ఒకప్పుడు మందంగా నూ సాగుతుంది ఆల్పైన పర్వతాలు నిర్మాణమైన యుగం పర్వతనిర్మాణానికి ప్రసిద్ధికన్నది ఈనాడు పర్వతనిర్మాణం చాలా మందంగా ఉన్నది

భూమిలోని శిలాప్రాంతాల కదలిక వల్లకూడా పర్వత నిర్మాణం జరుగుతుం దని, తెలుసుకున్నాం భూగర్భంలోని రాళ్ళ కదలిక అతి ముఖ్యమైనది. అదే లేకపోతే యీపాటికి సముద్రం భూమిని జయించివుండేదనే వాయువూ, నీరూ, మంచూ నేలను నిర్మించటం కన్న అరగ దీయటం హెచ్చు దీని ప్రభావంచేతనే సముద్ర మట్టానికి అరిగిపోయిన అనేక భూప్రాంతాలు మళ్లీ పైకి తోయబడినవి భూగర్భంలోని శిలల కదలిక పైకీ, కిందికీ ఉన్నప్పటికీ మొత్తం మీద హెచ్చుగా పైకి ఉంటుంది.

క్రమ పరిణామం

(తిన పేజీ తరువాయి)

కంఠంతో చెప్పారు. బావు బ్రతుకుల పంధిగ్గాలు పల్లలో నన్న పనివాళ్ళు, అప్ర మత్తతతో ప్రవర్తించి, అడుక్కుతినా ల్సిన దశను ఆదలకు పెట్టకెంచి, అందుల కంగీకరించారు. ఇది కార్మికుల విజయ మన్నారు కొందరుపెద్దలు. "కాదు-మా కృషిఫలితమ"న్నారు బయటి పెద్దలు కొందరు.

జీతాలతోటకు కొప్పుకున్న వాళ్ళల్లో సత్యంకూడా ఒకడు. అటు అంగీకరించి-ఇటు ఇల్లుచేరినప్పుడు నేను చూశాను కదా! అతనిలో ఇంతకుముందు కంటే కూడా విపరీతమైన మార్పు కనిపించింది. ముఖము తెల్లగా పాలిపోయింది. కళ్ళు కళకాంతులులేని డొప్పల్లా కనిపిం చాయి. ఇంతకంటే - వాకు తెలిసిన మాటల్లో చెప్పాలంటే-ప్రాణమున్న శవ ములా కనుపించాడు. గుమ్మంలో చితికిల పడిపోయిన సత్యాన్ని - అతని భార్య వచ్చి "స్నానానికి యీకపైనా లేస్తారా?" అని అడిగిన పదినిముషాలవరకు కూడా, అతనికి యీ వంక ధ్యాసరాలేదు.

సూర్యోదయమై అప్పటికంకా యెంతోసేపు కాలేదు డ్యూటీకి వెళ్ళ టానికి మా నాన్నగారు బట్టలు వేసు కుంటున్నారు. ఇంతలోనే ఇల్లెగిరి పోయేటంత ధ్వనితో సత్యము ఇంట్లో నుంచి యేడ్పు వినవచ్చింది. తల్లులు పిల్లలు ఒకటే కాకిఘోష. "ఇంతట్లోనే యేమి ముప్పువచ్చిందా!" అని మాకు ఆశ్చర్యముకలిగే - మా నాన్న, నేనూ వాళ్ళింటికి వెళ్ళాము అ తల్లి-పిల్లలు మమ్మల్ని చూట్టంతోనే - మరీ యేడ్పు పాగించారు సంగతేమిటని విచారిస్తే-సత్యం యే రాత్రివేళ లేచి వెళ్లిపోయి నాడో తెలియదు. అంతవరకు యింటికి రాలేదు. కానీ-అతనెప్పుడూ అలా అర్ధ రాత్రిల్లప్పుడు యెక్కడికయినా వెళ్ళి రావడము మేమెవ్వరమూ వినలేదు అయితే - ఆనాడు ఇంకా ఇంటికి రాని మాట కూడా నిజమే.

సత్యం యింట్లో లేకుండాపోయినా డన్న సంగతి ఆ వుదయమ్ము ఆ ప్పల వాళ్ళందరికీ తెలియలేదు. కొద్దిమందికి మాత్రము తెలిసినది ఆ కొద్దిపాటి మందైనా కాలం వృధా కానివ్వకుండా వెంటనేవచ్చి కడుపుమంటకొద్దీ తిట్టి పోయారు. ఆరాత్రి అప్పలవాళ్ళంతా సత్యం యిల్లు చుట్టేశారు ఎంత గట్టిగా తిట్టినా-చాలామంది తిట్టులతోనే సంబా రించుకొన్నారు కానీ-కొద్దిపాటిమంది చాలా దురుసుగానే ప్రవర్తించారు. తల్లి పిల్లల్ని కొటబోయారు. కొందరు తన్నే లాలు, గిన్నెలు బయటపడేశారు నేను మట్టుకు 'అప్పలిచ్చినవాళ్లు వూరు కుంటారా?' అని అనుకున్నా- మా నాన్న గారు మాత్రము ఆ చర్యలు సహించలేక పోయారు గుంపుమధ్యకు చొరబడి "చెడ్డ వాళ్ళం యెలాగూ చెడ్డాం అందు కనిదక్కులేని ఆడగూరు న్ని బాదితే-మన అప్పు తీరుతుందా? లేదూ-యీ తాళి తపేలాలు తీసుకపోతే మన అప్పులు తీరుతయా? అంత మాత్రానికి యీ అమాయకుల్ని బాధిస్తే - మనకు కూడా కట్టుకపోయేదీమీ వుండదు. కాబట్టి - ఇంతకాలము దయతో చూచిన మనం యీ కష్టకాలములో వారికున్న కొద్ది ఆదరువును తీసుకపోవటం భావ్యం కాదు వీరి నీ స్థితిలో విడిచిపెట్టండి సత్యం యీ గంపెడు సంసారాన్ని వొదిలి యెన్నాళ్లుంటాడు ఒకవేళ వున్నా - మనకు తెలిస్తే అత్తిని పోని స్తామా? కాశీలో వున్నా కట్టితెచ్చి అప్పులు తీర్చించుకుంటాము" అన్నారు మా నాన్న మా నాన్నగారి వుద్యోగ హోదానుబట్టి అయితేనేమి, 'యోగ్యుడు' అని అతని పన్న పేరునుబట్టి అయితేనేమి ఆ సమయములో మా నాన్నగారి మాట లకు విలువ దొరికింది లోలోపల యే మన్నా అనుకుంటే అనుకోవచ్చు కాని-బహిరంగంగా అతన్నెవరూ ఎదిరించలేక పోయారు

చెడ్డన, మంచిని సమదృష్టిలో మానవుడు సహించలేడేమో కాని - కాలము ధరిస్తుంది. అది చెట్టి నికృష్ట జీవియైనా అవకాశ మున్నంతవరకు తన పాత్రల్లో పెట్టి సందర్శించాలనే ప్రయత్నిస్తుంది

సత్యాన్ని ఇంతమంది తిట్టినా-కొంత మందికి సానుభూతి లేకపోలేదు నిరా ధారమైన సత్యం కుటుంబ పోషణకి చందాయెత్తి సత్యం భార్యకిచ్చిన వాడు ఈ విషయం రుజువైంది

అప్పల వాళ్ళందరూ - తిరిగి, తిరిగి "సత్యం మళ్ళీ వస్తాడు మన బాకీలన్నీ తీరుస్తాడు" అనే ఆశతో క్రమేపీ వదులు కోక తప్పిందికాదు. అయితే - సత్యం భార్యలో మాత్రం ఆ నిరాశకు చాలా కాలమువరకు తావు లేకపోయింది. "సత్యం జాడ తిప్పక తెలుస్తుంది అతని కీ వూళ్ళోకి రాటానికి ముఖం చెల్లకపోతే మరొక వూళ్ళో వుండయినా - మమ్ములను ఆ చోటికి రప్పించుకుంటాడు" అని ఆమె ఆశించింది. ఎదురు తెన్నులుచూచింది.

రేపు కాళ్ళే ఆపెంపుల పాడూపుకి మాత్రం అధికంగానే వుంది అక్కడా అక్కడా వాకిళ్లు చిమ్ముతున్న చప్పుడు వినబడు తుంది. కిట్నిటికంటే- పట్నంపోవాలని పూస్తున్న బండ్లయెద్దుల వెళ్ళోని గంటల శబ్దం మరీ వాకు నిద్రపట్టకుండా చేసింది. ఈ పరిస్థితి యెంతోసేపు సాగలేదు. పది నిముషాల్లోనే "మంచినీళ్లు బావిలో యేడోవుంది. చేదులు (తాటియాకులవి) దానికి తగిలి చిరిగిపోతున్నాయి" అన్న మాటలు వూరు ప్రారంభ మవు తున్నాయి. ఈ మారుమోతలకు వూరంతా లేవకతప్పిందికాదు చేతిలాంతర్లు వెలిగిం చారు కొందరు. కర్రలు పట్టుకొచ్చారు కొందరు, తాళ్లు పట్టుకొచ్చారు మరికొం దరు. లైట్లుపెట్టి బావిలోనికి చూస్తే - యేదో వల్లగ కనుబడుతుంది. బలమైన వాళ్ల నిద్దరిని బావిలోనికి దింపారు వాళ్లు బావిలోనికి దిగినవెంటనే "ఇదే శవం! యెవరో పడిపోయారు! అరటూ పైనున్న వాళ్ల కినబడేంత గట్టిగా అరిచారు.

ఆ చీకటిలో ఆ శవము వొడ్డు చేసే వరకు యెవరో తెలుసుకోటము కష్టమే అయింది ముఖాన్న విరబోసి కప్పిన జుత్తును తొలగించి చూశాము. యెవరో కాదు. "ఈ దిక్కుమాలిన పశులకు రేపు నీచేత్తోనే అంత ముద్దవొండిపెట్టు! అని అరి దీపంగా నన్న బ్రతిమాలుకొన్న సత్యం భార్య ఆ ముందుపాటి రాత్రి ఆమె మమ్ములను కడసారి చూచిపోటా నికే వచ్చిందని నేనప్పుడు అర్థము చేసు కొన్నాను.

సత్యం భార్యపోయిన పదిహేను రోజుల తరువాతనే - సత్యం తల్లి ఆపి ల్లల్ని తీసుకొని మావూరు వొదలిపెట్టింది. ఆ తరువాత సత్యం కుటుంబం సంగతే - మేము తలచటం అరుదైపోయింది.

మొన్న అనకాపల్లిలో బస్సు యె క్కుతూ వుండగా సత్యం కుటుంబం నాకు అకస్మికంగా జ్ఞాపకానికొచ్చింది అది వాయంతల నాకుగా బజ్రలో ఫ్ర గారు చొట్టలుపోయిన అల్యూమినియం గిన్నె చేతబట్టుకొని, గుడ్డ పేలికలను సు లుకు, మెడకు టుట్టుకొని,నాళ్ళ నాన్న మ్మను వెంటబెట్టుకొని అడుక్కొంటున్న సత్యం కొడుకు తలనని తలంపుగా నా కక్కడ తారశిల్లినందువల్ల నే.





Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T. Madras.

ఉత్తర అట్లాంటిక సముద్రంలోని ఒకమంచుగుట్ట, దీనిపైగా ఎగిరే విమానాన్ని బట్టి దీని ప్రమాణం ఊహించవచ్చు. ఇటువంటి మంచుగుట్టలు పెద్దస్టీమర్లను కూడా అతి సులభంగా భగ్నంచేస్తాయి. హిమానీ నదులు సముద్రాన్ని ప్రవేశించినప్పుడూ నదీ తాలూకు మంచు విరిగి గుట్టలుగా సముద్రంలో తేలుతుంది.